



మన

# జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 89 పేజీలు : 8 వెల : రూ.2/- ఆదివారం 26 ఏప్రిల్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



**కోల్‌కతా,మన జనప్రగతిఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని మిగతా2లో...

## ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం




**అమరావతి,మన జనప్రగతిఏప్రిల్ 25:** ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ మిగతా2లో...

## మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన

- రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు



**హైదరాబాద్,మన జనప్రగతిఏప్రిల్ 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ మిగతా2లో...

## అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షలు..డిశ్చార్జ్

విషయం తెలిసి లోక్‌భవన్‌కు వెళ్లి బాబు పరామర్శ




**విజయవాడ,మన జనప్రగతిఏప్రిల్ 25:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. కడుపులో తీవ్ర నొప్పి రావడంతో ఆయనను విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. బెంగళూరు నుంచి విజయవాడకు రావాల్సి ఉండగా, ఆయన ప్రయాణిస్తున్న విమానం ఆలస్యమైంది. మిగతా2లో...

## సంస్కరణలకు ముందు..తరవాత దేశాన్ని

# అధ్యయనం చేశా...

- సంస్కరణలకు అనుగుణంగానే విజన్-2020 అమలు
- టెక్నాలజీని అందుపుచ్చుకోవడంతోనే ఫలితాలు
- పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం
- ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్
- టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు అందుకోవడం ఆనందం
- దీంతో ఎపికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం
- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ అవార్డు కార్యక్రమంలో చంద్రబాబు



**ముంబై,మన జనప్రగతిఏప్రిల్ 25:**ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే మిగతా2లో...



## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

ఈగిల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు

ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

**అమరావతి,మన జనప్రగతిఏప్రిల్ 25:** డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. మిగతా2లో...

## ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

- పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు
- అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం
- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి




## తెలంగాణ రాజకీయ యవనికపై

# కొత్త పార్టీ



## ల్యాండ్ పూలింగ్ రైతులకు శుభవార్త

మే 1 నుంచి రైతులకు కౌలు నిధులు జమ

మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి,మన జనప్రగతిఏప్రిల్ 25:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు ఏపీ మంత్రి నారాయణ శుభవార్త తెలిపారు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు మే 1వ తేదీ నుంచి కౌలు నిధులు జమ చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌ను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు శ్రవణ్ కుమార్, భాష్యం ప్రవీణ్, సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, మిగతా2లో...

## అబద్దాల ప్రచారంలో సజ్జల దిట్ట

- జగన్ హయాంలో రైతులు ఆత్మహత్యలు
- నేడు వ్యవసాయానని పండగచేసి చూపుతున్నాం
- సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ అచ్చన్నాయుడు



**అమరావతి,మన జనప్రగతిఏప్రిల్ 25:**అబద్దాలు ప్రచారం చేయడంలో వైసిఇ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్ముంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023-24లో 143 లక్షల మెట్రిక్ మిగతా2లో...

- కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా..
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత



**హైదరాబాద్,మన జనప్రగతిఏప్రిల్ 25:** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
26 -04-2026

# అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి 12 గంటలకు చేరుకోవాల్సిన విమానం ఆలస్యంగా అర్ధరాత్రి 2 గంటల సమయంలో విజయవాడకు చేరుకుంది. అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తెల్లవారుఝూమున సుమారు 4:30 గంటలకు గవర్నర్‌కు కడుపులో నొప్పి ప్రారంభమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వైద్య పరీక్షల అనంతరం మాణిపాల్ ఆసుపత్రి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. జర్నీ ప్రభావం, అర్ధరాత్రి ఆలస్యం కావడం లాంటి చిన్న కారణాల వలన అస్వస్థతకు గురైనట్టుగా తెలుస్తోంది.. అయితే కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. గవర్నర్ వైద్య పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు.. శస్త్రచికిత్స ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. ఇవాళ ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నాయని చెప్పిన గవర్నర్.. ఆసుపత్రికి వస్తానని చెప్పి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోక్ భవన్‌కు వెళ్లారు. రాష్ట్ర గవర్నర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్వల్ప అస్వస్థత కారణంగా గవర్నర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసి, లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

# సంస్కరణలకు ముందు..తరవాత దేశాన్ని అధ్యయనం చేశా...

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠాత్మక ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేందప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్టాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. గంజాయి పెంపకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహాలోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలిగారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తున్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు వేల డ్రగ్స్ కేసులు ఉన్నాయని.. అవి ట్రయిల్‌లో ఉన్నాయని గణాంకాలతో సహా డీజీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐ.జి రవికృష్ణతోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

**కాకినాడ,మన జనప్రగతిఏప్రిల్ 25:** ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోలవరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు.

పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది.

నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు.

తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరపున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత–సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా–ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం–హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ది కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

# ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు హాజరయ్యారు. జస్టిస్ లీసా గిల్‌కు న్యాయవ్య వస్థలో 35 ఏళ్లకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్భాల్ సింగ్ బ్రార్ కుమార్తెన జస్టిస్ లీసా గిల్ నవంబర్ 17, 1966 న చండీగఢ్‌లో జన్మించారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయ వాదిగా నమోదు చేసుకుని, పంజాబ్–హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 24 ఏళ్ల పాటు సివిల్, క్రిమినల్, రెవెన్యూ విభాగాలలకు సంబంధించిన కేసులు వాదించారు.ఆపై చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతానికి సుదీర్ఘకాలం ప్రభుత్వ న్యాయవాదిగా, పలు బోర్డులు, కార్పొరేషన్లకు ప్రతినిధిగా పనిచేశారు. 2014 మార్చి 31న పంజాబ్–హరియాణా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తన కెరీర్‌లో ఎన్నో సంచలన తీర్పులను జస్టిస్ లీసా గిల్ వెలువరించారు. సుప్రీంకోర్టు కొలీజియం 'అడ్వాన్స్ ట్రాన్స్‌ఫర్' పాలసీలో భాగంగా ఈ ఏడాది మార్చిలోనే ఎపి హైకోర్టు కు బదిలీపై వచ్చారు. 2028 నవంబర్ 16 వరకూ ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతారు. హైకోర్టు సిజె జస్టిస్ లిసా గిల్‌కు సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముందే అభినందనలు తెలిపారు. సమావేశమై పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచా రం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

# ల్యాండ్ పూలింగ్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

అడిషనల్ కమిషనర్లు భార్గవ తేజ, కార్తీక్, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్మార్వోలు హాజరయ్యారు. ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వేలైన్, రైల్వేస్టేషన్ కోసం 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఎంజాయ్‌మెంట్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ నిర్వహణ ఏజెన్సీలతో పలు కీలక అంశాలపై మంత్రి నారాయణ చర్చించారు. లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ఫ్రెష్‌వేస్ ఎలాంట్‌ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి వ్యర్థాల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. ఎలాంట్‌ల ఏర్పాటుకు స్థలం ఇబ్బందిగా ఉన్న చోట కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

# అబద్దాల ప్రచారంలో సజ్జల దిట్ట

(మొదటి పేజీ తరువాయి)

టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ది చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. ఆయిల్ పామ్ సాగులో ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి, ఉ÷ఎంను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఇంకా అబద్దాలతో రైతులను మోసం చేయాలని చూస్తే ప్రజలే వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

## ● గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,మన జనప్రగతిఏప్రిల్ 25:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
26 -04-2026

## పచ్చదనం - అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం: ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్‌కుమార్



**పత్తికొండ మన జనప్రగతిఏప్రిల్ 25:-**పచ్చదనం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పత్తికొండ పట్టణంలోని కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు వద్ద రహదారి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పట్టణంలో నిర్మించిన పలు సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు పక్కన రూ.65 లక్షలు, రాందాస్ నగర్‌లో రూ.70 లక్షలు, కటికే వీధి నుండి బ్యాంకు వరకు రూ.43 లక్షలు, ఆంజనేయ నగర్‌లో పీలస్ పీర్ల స్వామి గుడి పక్కన రూ.16 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.12 లక్షలతో నిర్మించిన రహదారులను ప్రారంభించారు. మొత్తం రూ.2 కోట్లు 6 లక్షల వ్యయంతో ఈ పనులు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీబీజేపీజనసేన కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.గత వైసీపీ పాలనలో రహదారులు అధ్వానంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణాన్ని చేపట్టామని పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 100 శాతం సీసీ రహదారులు నిర్మించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి:సిఐటియు నేత ఎం.రవిచంద్ర

### గ్రామపంచాయతీ కార్మికులకు సెలవు ఇవ్వాలని ఈఓ నరసింహులకు వినతి



**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:-** మేడే (కార్మికుల దినోత్సవం)ను విజయవంతంగా నిర్వహించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్తికొండ పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో, గ్రామపంచాయతీ ఈవో నరసింహులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ, మేడే రోజున గ్రామపంచాయతీ కార్మికులకు సెలవు ప్రకటించాలని కోరారు. కార్మిక వారోత్సవాలను విజయవంతం చేసేందుకు కార్మికులు పెద్ద సంఖ్యలో మేడే సభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా మేడేను జరుపుకోవాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలను ఖండిస్తూ, కార్మికులపై వ్యతిరేక విధానాలు అమలు చేసే ప్రభుత్వాలకు హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సభ్యులు నరసన్న, సతీష్, మరి స్వామి, శీను తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్, డీజల్‌ను సరఫరా చేయాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:-** వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్, డీజల్ ను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పెట్రోల్ బంక్ ల యాజమాన్యాలను ఆదేశించారు. శనివారం నగరంలోని సూర్యదేవాలయం పక్కన ఉన్న హెచ్పీ పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తాలోని నయారా పెట్రోల్ బంక్ ను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పెట్రోల్ బంక్ లో సరైన నిల్వలు ఉండే విధంగా చూ సుకోవాలని , వినియోగదారులకు ఇబ్బంది లేకుండా పెట్రోల్,డీజల్ సరఫరా చేయాలని యాజమాన్యాలను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలు జరగకూడదని జేసీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జేసీ వాహనదారులతో మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ అవసరానికి తగినంత నిల్వ ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజా రఘువీర్ పాల్గొన్నారు.

## కర్నూలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సివిల్ జడ్జి మహమ్మద్ అజామ్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:-**ఇటీవల వెలువడిన ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ సర్వీసెస్ ఫలితాలలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మహమ్మద్ అజామ్ శనివారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ మహమ్మద్ అజామ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయాన్ని ప్రశంసిస్తూ, న్యాయవ్యవస్థలో ప్రజలకు న్యాయం అందించే దిశగా సేవలు అందించాలని సూచించారు.తండ్రి పోలీస్ శాఖలో సేవలందిస్తుండగా, కుమారుడు న్యాయవ్యవస్థలో ప్రతిష్టాత్మక స్థానం పొందడం గర్వకారణమని ఎస్పీ కొనియాడారు.ఇది సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మహమ్మద్ అజామ్ నేపథ్యం.కర్నూలు రూరల్ మండలం బి. తాండ్రపాడు గ్రామానికి చెందిన మహమ్మద్ అజామ్, కర్నూలు జోనల్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అల్లాబకాష్, షేకూన్ దంపతుల కుమారుడు.జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది మహమ్మద్ అజామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు..ప్రజలు ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:-**జిల్లాలో పెట్రోల్,డీజిల్ సరఫరాపై కొరత లేదని,అవసరానికి తగినంత నిల్వ ఉందని,ప్రజలు ఆందోళన చెందవద్దు అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరా అంశాలపై జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 166 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, అవి బిపిసిఎల్, హెచ్‌పి, ఐఓసీఎల్, జియో, నయారా వంటి ప్రధాన కంపెనీలకు చెందినవని చెప్పారు. జిల్లాలో రోజువారీగా సగటున 2,36,000 లీటర్ల పెట్రోల్ వినియోగం జరుగుతుండగా, ప్రస్తుతం జిల్లాలో 7 లక్షల లీటర్ల పెట్రోల్ నిల్వ ఉందని తెలిపారు. అదనంగా ట్రాన్సిట్‌లో 6,39,000 లీటర్లు ఉండటంతో మొత్తం కలిపి 13,19,439 లీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉందని వెల్లడించారు. ఈ నిల్వలతో 6 నుంచి 7 రోజుల వరకు సరఫరా కొనసాగించగలమని స్పష్టం చేశారు. డీజిల్ విషయంలో కూడా ఎటువంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రోజుకు సగటున 3,16,848 లీటర్ల డీజిల్ సరఫరా జరుగుతుండగా, ప్రస్తుతం 5,65,000 లీటర్ల డీజిల్ నిల్వ మరియు ట్రాన్సిట్‌లో 5,06,564 లీటర్లు ఉన్నాయని చెప్పారు. మొత్తం కలిపి 11 లక్షల లీటర్ల డీజిల్ అందుబాటులో ఉండటంతో సుమారు 4 రోజుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుంది అని తెలిపారు. అయితే, ప్రజలు భయంతో అధికంగా పెట్రోల్, డీజిల్‌ను క్యాన్లు, డబ్బాలు, బ్యారెల్స్‌లో నిల్వ చేసుకోవడం వల్ల జిల్లాలోని 166 బంకుల్లో 32 బంకులు తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోతుందని, ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కానీ వాస్తవానికి ఎక్కడా ధరలు పెరగలేదు, సాధారణ ధరలకే సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పెట్రోల్ ధర సుమారు రూ.109, డీజిల్ ధర రూ.97 వద్ద ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అపోహలు నమ్మకుండా సాధారణంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ విధంగా అధికంగా కొనుగోలు చేయడం వల్ల నిజంగా అవసరమైన వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ తగినంత ఉంది, ఎటువంటి కొరత లేదు. ప్రజలు భయపడవద్దు, అపోహలను నమ్మకూడదని అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ ను బ్లాక్ లో అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## కిశోర బాలబాలికల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి అవసరం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




**కర్నూలు మన జనప్రగతి ఏప్రిల్ 25:-** కిశోర బాలబాలికల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు చెందిన సీడీపీఓలు, కోఆర్డినేటర్లతో "కిషోర్ వికాసం2026 వేసవి కార్యక్రమాలు"పై ప్రాంతీయ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ కిశోర దశలో ఉన్న బాలబాలికల హక్కులు, సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం వంటి అంశాలపై దృష్టి అవసరమన్నారు. ప్రతి బాలికకు అనీమియా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు.తల్లిదండ్రుల వలసల వల్ల విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోతున్నదని, దీనికి పరిష్కారంగా 70 సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేసి నాలుగు వేల మందికి విద్య కొనసాగిస్తున్నామని తెలిపారు. డ్రాపౌట్ విద్యార్థుల్లో 7 వేల మందిని తిరిగి పాఠశాలల్లో చేర్పించామని వెల్లడించారు.బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలను అరికట్టేందుకు గ్రామ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిల్లలకు గుడ్, బాడ్ టచ్, రుతుక్రమం, లైంగిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. లైంగిక ఆరోగ్య అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు తమ జిల్లాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సమస్య లను పంచుకున్నారు.కిశోర బాలబాలికల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి, యునిసెఫ్ ప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు


● చెన్నూరు సీఐ చాంద్ బాషా



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:-** చెన్నూరు పోలీస్ స్టేషన్ కొత్త సిఐగా బాధ్యతలు స్వీకరణ తర్వాత శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ నేర రహిత సమాజమే లక్ష్యంగా పనిచేసేందుకు పత్రిక విలేకరులు, ప్రజలు అందరూ చట్టానికి సహకరించాలని కోరారు. తన పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా ప్రత్యేకంగానిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలపై, మైనర్ పిల్లలపై జరిగే ఆకృత్యాలు పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు, గంజాయి, విచ్చలవిడిగా బయట మద్యపానం సేవించడం, జూదము, మట్కాలకు ఎవరు పాల్పడిన కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్న వారి పైన చర్యలు ఉంటాయని, రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు. కొత్త రోడ్డు హైవే పైన ఉండే ట్రాఫిక్ సమస్యలను వీలైనంతవరకు చొరవ చూపి పరిష్కార దిశగా పాటుపడతామని చెప్పారు. వాహనదారులందరూ సరైన పత్రాలతో, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు. రాత్రి పది గంటల తర్వాత దుకాణాలన్నీ మూసివేయాలని, ఆకృత్యాలకు పాల్పడే చిల్లర బ్యాచ్ లను కఠినంగా శిక్షిస్తామని, రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. శాంతిభద్ర పరిరక్షణలో ప్రజల సహకారం ముఖ్యమని, పోలీస్ స్టేషన్ తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచి ఉంటాయని, ఫిర్యాదుదారులు ఎవరైనా సరే నేరుగా వచ్చి తనకు సంప్రదించవచ్చన్నారు.

## బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్‌కు సత్కారం

● పులివెందులలో వైఎస్సార్సీపీ శుభాకాంక్షలు ● దుశ్శాలువతో ఘనాభినందన ● నేతలు,కార్యకర్తల హాజరు



**పులివెందుల స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 25:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో పులివెందులలో నిర్వహించిన కార్యక్రమంలో, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.వైఎస్సార్సీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌కు దుశ్శాలువ కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్, జిల్లా బీసీ కార్యవర్గ సభ్యులు చల్లా రమేష్, పులివెందుల నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు కార్తీక్,కో- ఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి, తొండూరు బీసీ అధ్యక్షుడు పందిగోటి గంగరాజు,మల్లికార్జున,దేరండల అమరేశ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే తొండూరు గ్రామ కమిటీ బీసీ నాయకులు గంగరాజు సహా వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వరప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోషల్ మీడియా కేసుల దర్యాప్తు వేగవంతం

● పులివెందుల డీఎస్పీ బి.మురళి నాయక్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:** సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు మరియు కుల దూషణలకు పాల్పడుతున్న వారిపై నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసినట్లు పులివెందుల డీఎస్పీ బి.మురళి నాయక్ వెల్లడించారు.శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన దర్యాప్తు పురోగతిని వివరించారు.నవంబర్ 8, 2024న నమోదైన కేసు నంబర్ 409లో సుమారు 77 మందిని నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు.ప్రధానంగా వర్రా రవీందర్ రెడ్డి,సజ్జల భార్గవ రెడ్డి మరియు అర్జున్ రెడ్డిలు ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నిందితులు వివిధ కోర్టులను ఆశ్రయించగా కడప ఫోర్త్ ఏడీజే కోర్టు నిందితులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పోలీసులు పిలిచినప్పుడు విచారణకు హాజరై సహకరించాలని కోర్టు సూచించినట్లు డీఎస్పీ తెలిపారు.కోర్టు ఆదేశాల మేరకు సజ్జల భార్గవ రెడ్డి తన తరపు న్యాయవాది ఓబుల్ రెడ్డి తో కలిసి విచారణకు హాజరయ్యారని సోషల్ మీడియాలో పోస్టులు చేసేందుకు ఉపయోగించిన ల్యాప్‌టాప్‌లు,సెల్ ఫోన్లు పోలీసులకు అప్పగించాలని ఈ సందర్భంగా వారికి సూచించినట్లు తెలిపారు.ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకు నిందితులకు 41 నోటీసులు జారీ చేశామని నేడు మధ్యాహ్నం 2 గంటలకు పులివెందుల సబ్ డివిజన్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించామని డీఎస్పీ పేర్కొన్నారు.మరోవైపు బి.కొత్తకోటలో నమోదైన కేసుపై విలేకరులు ప్రశ్నించగా ఆ వివరాలు ఇంకా అందాల్సి ఉందని, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా పరిధిలో ఆ కేసు దర్యాప్తులో ఉందని ఆయన స్పష్టం చేశారు.విచారణలో భాగంగా పారదర్శకత కోసం వీఆర్వోల సమక్షంలో పంచనామా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
26 -04-2026

## రౌడీలు, ఆకతాయిలు తస్మాత్ జాగ్రత్త

**- రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే వార్నింగ్**




**ఒంటిమిట్ట మన జనప్రగతి ఏప్రిల్ 25:**-కడప జిల్లా ఒంటిమిట్ట పోలీస్ సర్కిల్ పరిధిలోని పలు కేసుల్లో నలుగురు ముద్దాయిలు అరెస్ట్.ఒంటిమిట్టకు చెందిన ఈరి హర్ష వర్ధన్ ను కులం పేరుతో దూషించి, గాయపరచిన కేసులో కట్టా మల్లికార్జున, కట్టా బాలకృష్ణ, పూల కిరణ్ అరెస్ట్,పరారీలో మరో ఇద్దరు. నందలూరు మండలం గట్టుమీద పల్లిలో బెల్లం కొండయ్యను రాయి తో కొట్టి చంపిన కేసులో చిన్నయ్య అనే వ్యక్తి అరెస్ట్. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాజంపేట ఏ ఎస్పీ మనోజ్ రాంనాథ్ హెడ్గే.మీడియా సమావేశంలో పాల్గొన్న ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు నందలూరు ఎస్సై మల్లికార్జున రెడ్డి, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది.

## ప్రతిభ చూపిన పీసీని సత్కరించిన ఏ.ఎస్.పి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి ఏప్రిల్ 25:** ప్రొద్దుటూరు 2-టౌన్ పిఎస్ పరిధిలో జరిగిన చోరీ కేసులో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డిని శుక్రవారం స్థానిక సబ్ డివిజన్ కార్యాలయం లో ఏఎస్పీ విభుకృష్ణ అభినందించారు. బంగారు ఆభరణాలు దొంగతనానికి పాల్పడిన నిందితులను గుర్తించి, రికవరీ చేయడంలో పీసీ మధుసూదన్ రెడ్డి కీలక పాత్ర పోషించాడని అభినందించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి ఏప్రిల్ 25:**-వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచన మేరకు చిన్న శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి కి రాష్ట్రస్థాయి హోదాలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా అవకాశం కల్పించిన అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ప్రభాకర్ రెడ్డి తమ అనుచరులతో కలిసి నేడు రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి ఆయనకు కృతజ్ఞతలను తెలియజేయడం జరిగింది.

## నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 25:**-మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి ఆలయంలో అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ చార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారుజామున పవిత్ర జలాలతో స్వామివారి విగ్రహానికి అభిషేకం చేసి అనంతరం పంచామృతాభిషేకం, కుంకుమార్చన,ఆకుల పూజలు నిర్వహించారు.స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.ఈ సందర్భంగా నలుమూల ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు,అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ సంస్థలు మరియు దత్తత సంస్థలలో పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమం




**కడప రూరల్ మన జనప్రగతి 25:**- రిమ్స్ డీఈఐసీ విభాగం వారు - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వైఎస్ఆర్ కడప జిల్లా వారి ఆదేశాల మేరకు "మిషన్ వాత్సల్య పిల్లల సంరక్షణ సంస్థలు మరియు దత్తత సంస్థలలో పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. వైఎస్ఆర్ కడప జిల్లా లోని బాలసదనం అక్కయ్య పల్లి కడప సందర్శించి, అక్కడ ఉన్న పిల్లలకు డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ టీమ్ ద్వారా సమగ్ర ఆరోగ్య పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్ ఆరిపుల్ల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ టీమ్కి చెందిన సభ్యులు పాల్గొన్నారు: శిశు వైద్య నిపుణులు డాక్టర్ విష్ణు వందన గారు,దంత వైద్య నిపుణులు , శిశు మరియు క్లినికల్ మానసిక నిపుణులు, డీఈఐసీ మేనేజర్ ఎన్ .నవీన్ కుమార్ ,స్పెషలిస్ట్ వైద్య బృందం మరియు పద్మజ సూపరిండెంట్ బాలసదనం అక్కయ్య పల్లి కడప వారు పాల్గొన్నారు. పై బృందం కలిసి బాలసదనం అక్కయ్య పల్లి కడప 26 పిల్లలందరికీ సమగ్రంగా ఆరోగ్య పరిశీలన నిర్వహించారు. స్క్రీనింగ్ సమయంలో గుర్తించిన ఆరోగ్య మరియు అభివృద్ధి సమస్యలున్న పిల్లలను తదుపరి చికిత్స మరియు ప్రత్యేక సేవల కోసం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్ ఆరిపుల్ల బాలసదనం అక్కయ్య పల్లి కడప సిబ్బంది అందరూ పూర్తి సహకారం అందించారు.


## రూరల్ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదు

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- తాగునీటి సమస్యపై అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం
- పీఏబిఆర్ నుంచి మరో 10ఎం.ఎల్.డి. నీరు ఇచ్చేలా ప్రణాళికలు



**అనంతపురం మన జనప్రగతి ఏప్రిల్ 25:**- అనంతపురం రూరల్ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో తాగునీటి సమస్యలపై ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యసాయి నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీరు ప్రభాకర్ రావు, ఏఈ చౌదరి, ఆర్.డబ్ల్యూఎస్ డీఈ శ్రీధర్, ఏఈ హరి కుమార్, ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలంలోని గ్రామాలు, నగరం చుట్టూ విస్తరించి ఉన్న శివారు కాలనీలలో నెలకొన్న త్రాగునీటి సమస్యల గురించి ప్రధానంగా చర్చించారు. రూరల్ మండలంలో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తాగునీరు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల తాగునీటి సమస్య కనిపిస్తోందన్నారు. ప్రస్తుతం పీఏబిఆర్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి 25 ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి కొత్తగా జల జీవన్ మిషన్ పథకం కింద 10ఎం.ఎల్.డి నీటిని సంపుకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సత్యసాయి నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇందుకు అంగీకరించారు. అనంతపురము రూరల్ మండలంలోని గ్రామాలలో త్రాగు నీటి సమస్య గురించి చర్చించారు. ముఖ్యంగా పాపంపేట, కక్కలపల్లి కాలనీ, అక్కంపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. ఈ సమస్య తీర్చడానికి ఆలమూరు చెరువు క్రింద బోర్ వెల్స్ మరియు పైపు లైను ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. జల జీవన్ మిషన్ 2 క్రింద పనులు వెంటనే చేపట్టి, ఆయా గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉందని తెలిసినా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## ప్రొద్దుటూరులో శాంతియుతంగా సాగిన పాలీసెట్ పరీక్షలు..అధికారుల సంతృప్తి




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి ఏప్రిల్ 25:**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పాలీసెట్2026 ప్రవేశ పరీక్షలు ప్రొద్దుటూరు పట్టణంలోని 7 పరీక్షా కేంద్రంలో శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రొద్దుటూరు కేంద్ర పరిధిలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో కలిపి 2666 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావలసి ఉండగా, అందులో 1562 మంది అబ్బాయిలు, 1104 మంది అమ్మాయిలు ఉన్నారు. వీరిలో 2517 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. హాజరైన వారిలో 1475 మంది అబ్బాయిలు, 1042 మంది అమ్మాయిలు ఉన్నారు. అలాగే 149 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. గైర్హాజరైన వారిలో 87 మంది అబ్బాయిలు, 62 మంది అమ్మాయిలు ఉన్నారు. మొత్తం హాజరు శాతం 94.41 గా నమోదైంది. అబ్బాయిల హాజరు శాతం 94.43 కాగా, అమ్మాయిల హాజరు శాతం 94.38గా నమోదైంది. కేంద్రాల వారీగా పరిశీలిస్తే, ఎస్.ఎం.టి. వై.వి.ఎస్ మునిసిపల్ గర్ల్స్ హై స్కూల్‌లో అత్యధికంగా 96.11శాతం హాజరు నమోదైంది. మిగతా కేంద్రాల్లో కూడా 91శాతం నుండి 95శాతం మధ్య హాజరు నమోదైనట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి మీడియాకు తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలి

- రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎం మహేష్ కుమార్



**కడప టౌన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:**- శనివారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ హోంగార్డ్స్ పెరేడ్ ను పరిశీలించడం జరిగింది.తరువాత దర్బార్ లో హోంగార్డ్స్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హోంగార్డు కమాండెంట్ హోంగార్డుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు.మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి సమర్థవంతంగా సేవ చేయగలరన్నారు.అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు.అనంతరం నిర్వహించిన 'దర్బార్'లో హోంగార్డులు తమ సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే హోంగార్డ్స్ కు సంబదించిన వెల్ఫేర్ స్కీమ్స్ గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య ఏ.ఆర్ డి.ఎస్.పీ పి.నాగేశ్వర రావు హోంగార్డు డిఎస్పీ ప్రసాద్ హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యానికి చేరువలో మలేరియా రహిత సమాజం: డాక్టర్ పి.ఓబులేసు




**ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:**-చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు మాట్లాడుతూ, ఈ సంవత్సరం "ఇప్పుడు మనం సాధించగలం, ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.నక్కలదిన్నె పీహెచ్‌సీ పరిధిలో 2022 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని ఆయన వెల్లడించారు. ఒక డెంగ్యూ కేసు నమోదైన వెంటనే తక్షణ చర్యలు తీసుకుని నివారణ చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని క్రిమిసంహారక మందుల పిచికారీ ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మలేరియా జ్వరాల లక్షణాలు, దాని ప్రభావం, ముందస్తు జాగ్రత్తలు, ఆసుపత్రిలో లభించే వైద్య సేవల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సిబ్బంది ద్వారా "చిన్న ప్రాణం పెద్ద ప్రమాదం", "దోమ కాటు పెను ముప్పు", "మలేరియా రహిత సమాజం మన బాధ్యత" వంటి నినాదాలతో అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం "డ్రైడే-ఫ్రైడే"గా పాటిస్తూ ఎయిర్ కూలర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, మురుగు కాల్వలను శుభ్రం చేయడం ద్వారా దోమల నివారణ సాధ్యమవుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య, సూపర్వైజర్ భవాని, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ సమృద్ధిగా - ఆందోళన అవసరం లేదు

**బంక్‌ల వద్ద యథావిధిగా సరఫరా కొనసాగుతోంది: జేసీ అపూర్వ భరత్**




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:**- జిల్లాలో ఇంధన కొరతపై వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, సరఫరా యథావిధిగా కొనసాగుతోందని తెలిపారు. తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు భయాందోళనకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన పర్యవేక్షణ చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 160 పెట్రోల్ బంకుల వద్ద మండల స్థాయి అధికారులను నియమించి, నిల్వలు మరియు అమ్మకాలపై నిత్యం పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ప్రతిరోజూ నివేదికలు సమర్పించేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇటీవల కాకినాడ నగరంలోని పలు పెట్రోల్ బంకులను స్వయంగా సందర్శించి స్టాక్, అమ్మకాల పరిస్థితిని పరిశీలించినట్లు చెప్పారు.గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగానే ఉన్నాయని, ధరల పెంపుపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులు అవసరమైన మేరకు నిల్వలను నిరంతరాయంగా సరఫరా చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.అలాగే, వినియోగదారులు అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. భద్రతా కారణాల రీత్యా బాటిళ్లు, క్యాన్లు వంటి లూజ్ కంటెయినర్లలో ఇంధన విక్రయాలను నిషేధించినట్లు తెలిపారు.జిల్లాలోని ఇంధన బంకులపై జాయింట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తరచుగా తనిఖీలు నిర్వహిస్తాయని, అక్రమ నిల్వలు లేదా బ్లాక్ మార్కెట్ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జేసీ హెచ్చరించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
26 -04-2026

# ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలి..!: చింతా మోహన్



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 25:–** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కడప కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. 1958లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా ఉన్న కాసు బ్రహ్మానంద రెడ్డి కాలంలో తొలిసారి పీఆర్సీ అమలు చేసినట్లు గుర్తుచేశారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, గత ఎనిమిదేళ్లుగా అది పెండింగ్‌లో ఉందని విమర్శించారు. ఉద్యోగులకు సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని పేర్కొంటూ, వాటిని నెలలోపు చెల్లించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. అమరావతిలో ఖర్చులు పెంచుతూ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, నారా చంద్రబాబు నాయుడు మరియు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇద్దరూ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. రాజధాని అంశంపై వారి వైఖరిని ప్రజలు గమనించాలని సూచించారు. అదే విధంగా, రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, రైతులకు సరైన సహాయం అందడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్, సమీవుల్లా, మహమ్మద్ అల్లీ, ఆరిఫ్ ఉల్లా, గంగాధర్, విజయ భాస్కర్, చాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు అందరి సహకారం అవసరం: డిఐఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మలేరియా నివారణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, సిహెచ్ఓ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియాను నివారించవచ్చని తెలిపారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు దోమతెరలు వినియోగించాలని సూచించారు. మలేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉందని, సమాజం మొత్తం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం డిఐఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ మరియు సాధారణ టీకాల అమలు గురించి ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సీలోని ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్‌ను పరిశీలించారు. చెన్నూరు 2వ వార్డులో నిర్వహిస్తున్న యూఐపీ కార్యక్రమాన్ని సందర్శించి, ఉప్పరపల్లె సబ్ సెంటర్‌లో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెచ్ఈ లక్ష్మీదేవి, హెచ్ఎస్ సుబ్బరామయ్యతో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి: ఏటీయల్ వెంకటేశులు

## పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు సువర్ణ అవకాశం



**బొమ్మనహల్ మన జనప్రగతి ఏప్రిల్ 24 :–** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఆర్టీ సెట్‌కు దరఖాస్తులను చేసుకోవాలని కనేకల్ ఏరియా ఏటీయల్ వెంకటేశులు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదుకున్న విద్యార్థులు 520 పైగా మార్కులు పొందినవారు స్పెషల్ సెమి స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ కు అర్హులు అన్నారు,ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సెమీ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్‌లకు అర్హులన్నారు,అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ సిలబస్ లో 430 పైగా మార్కులు పొందినవారు స్పెషల్, సెమి స్కాలర్ షిప్ అర్హులన్నారు,ప్రైవేట్ పాఠశాలల్లో 450 కి పైకి మార్కులు సాధించిన వారు సెమీ స్కాలర్ షిప్ అర్హులన్నారు,ఇందులో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు మాత్రమే ఆర్డిటి సెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు,దరఖాస్తులు ఆర్డిటి ఏరియా కార్యాలయంలో అందజేస్తారన్నరు,**ప్రవేశ పరీక్ష లేదు** ఈ ఏడాది ఆర్టీ సెట్‌కు ప్రవేశ పరీక్ష ఉండదన్నారు.మెరిట్,విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను బట్టి ఎంపిక చేస్తామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు అర్హులు కాదన్నారు,ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న రూ.15 వేల లోపు వేతనం ఉంటే మాత్రమే అర్హత ఉంటుందని చెప్పారు,**అవసరమైన పత్రాలు ఇవీ..** దరఖాస్తుకు విద్యార్థి,తల్లిదండ్రుల ఆధార్ కార్డులు,పదో తరగతి మార్కుల జాబితా,రేషన్ కార్డు, విద్యార్థి ఫోటోలు,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు ఆ డి టి ఏరియా కార్యాల యంలో విద్యార్థులు అందజేయాల్సి ఉంటుందని ఏటియల్ వెంకటేశులు తెలిపారు,

# బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్‌కు సత్కారం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వి వరప్రసాద్ ను నియమించడం జరిగింది ఈ సందర్భంగా శనివారం సాయంత్రం సన్మాన కార్యక్రమం నిర్వహించారు ప్రముఖ కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు నారాయణస్వామి శేఖర ప్రశాంత్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ నెంబర్ దాసరి చంద్రమౌళి శ్రీను కొమ్మెర హరినాథ్ శ్రీనివాసులు రెడ్డి గంగిరెడ్డి రాజా దుష్యంత్ రెడ్డి లో పాల్గొని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి వరప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత ఇవ్వడం జరిగిందని తూచా తప్పకుండా విధులు నిర్వహిస్తానన్నారు అంతే కాకుండా రాష్ట్రంలోని బీసీ సమస్యలపై నా వంతు గల వ్యక్తి ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందుండి పోరాడతానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మరియు వరప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు

# చెన్నూరులో నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మండల కేంద్రమైన చెన్నూరు శివాలయం వీధిలో వెలసిన జగద్గురు శ్రీమద్ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, చెన్నూరు యూత్ లాఫింగ్ ఫెడరేషన్ సహకారంతో నిర్వహిస్తున్నారు. సుమారు 21 సంవత్సరాల క్రితం దాతల సహాయంతో ఈ ఆలయం నిర్మించబడగా, ప్రతి సంవత్సరం ఆరాధన మహోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. వైశాఖ శుద్ధ దశమి రోజున శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సజీవ సమాధి (జీవైక్య సమాధి) ప్రవేశించిన సందర్భంగా ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మహోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాతం, ఉదయం 6 గంటలకు అభిషేకం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబ గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా కోలాటం కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి: తల్లిదండ్రులకు పిలుపునిచ్చిన గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రతి ఏడాది నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాలు ఈ నెల 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరిగే ఈ శిబిరాలు వేసవి సెలవులను సార్థకంగా గడపడానికి విద్యార్థులకు మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు అందరూ ఈ శిబిరాల్లో పాల్గొని తమ సృజనాత్మకతను, విజ్ఞానాన్ని, పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిబిరాల్లో పుస్తక పఠనం, సృజనాత్మక రచన, సైన్స్ ప్రయోగాలు, చిత్రలేఖనం, వ్యక్తిత్వ వికాసం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం, పప్పెట్ తయారీ వంటి పలు విద్యా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని వివరించారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని కోరారు. వివరాలకు:కె. కిషోర్, ఉప గ్రంథాలయ అధికారి (ఇన్‌చార్జ్)ఫోన్: 9948060403, 9949228623.

# మలేరియా నివారణపై గ్రామాల్లో అవగాహన ర్యాలీలు

## • దోమ కుట్టకూడదుదోమ పుట్టకూడదు



**బొమ్మనహల్ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామ ప్రజలకు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు,"దోమ కుట్టకూడదుదోమ పుట్టకూడదు,"చిన్న దోమ పెద్ద ప్రమాదం మలేరియా అంతం మనపంతం,"అనే నినాదాలతో పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్య భద్రతపై చైతన్యం కల్పించారు. అదేవిధంగా శ్రీధరగట్ట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ..మలేరియా ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని,జ్వరం,వాంతులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మరియు 2030 నాటికి మలేరియా రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలంటే ప్రజలు మురికికుంటలు లేకుండా ఉంచి,డ్రై డే పాటిస్తూ దోమతెరలు వినియోగించాలని సూచించారు. ఎంఎల్ హెచ్ పి నాగమణి,సిహెచ్ఓ రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,అలివేణి, మస్తాన్ వలి,ఈరమ్మ,హరిత,లక్ష్మి ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్కసెంటు భూమినైనా ఆక్రమించే ఉంటే దేనికైనా సిద్ధం..!

## • వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి




**కడప మన జనప్రగతి ఏప్రిల్ 25:–** తాను ఎక్కడైనా ఒక్క సెంటు డీకేటీ భూమి ఆక్రమణ చేసుంటే దేనికైనా సిద్ధమేనని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీదే కదా ఉన్నది నేను ఎక్కడ అన్యాయంగా ప్రభుత్వ భూమినైనా, ఎవరిదైనా ప్రైవేట్ వ్యక్తుల భూమి అయినా ఆక్రమించింటే నిరూపించాలని సీఎం చంద్రబాబునాయుడుకు సవాల్ విసిరారు. పెద్ద దస్తగిరి మా వాడేనని, నాకు మంచి అనుచరుడు, వ్యాపారస్తుడని అన్నారు. వైసీపీ అంటే ప్రేమతో పార్టీ కోసం కృషి చేసేవాడని, అతని హత్యకు మేము కుట్రపన్నుతామా నీచమైన వ్యాఖ్యలు మీకు సరికాదన్నారు. మావాడు చనిపోయి మేము బాధపడుతుంటే మంచి అనుచరుణ్ణి కోల్పోయాన్నే అని మేము చింతనతో ఉన్నామన్నారు. మాపై అనవసరంగా నిందలు వేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రయేయం ఉన్నట్లు నిరూపించాలని, అధికారంలో మీరే ఉన్నారు కదా నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి, పులిసునీల్, లక్ష్మీనారాయణ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# మాజీ గ్రంథాల సంస్థ అధ్యక్షుడికి నివాళులర్పించిన భూపతి రాజు




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కీర్తిశేషులు శిరంగు సత్తిరాజుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతి రాజు వర్మ (సాయిబాబా రాజు) ఘన నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది కూడా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఈశ్వర్ రాజు మాట్లాడుతూ, శిరంగు సత్తిరాజు 1955 నుంచి 1987 వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా సేవలందిస్తూ గ్రంథాలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన తీసుకొచ్చిన మార్పులు, సంస్కరణలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పోలంకి నాగరాజు, ఎం. శ్రావ్య, కిషోర్, సాయి తదితరులు పాల్గొని శిరంగు సత్తిరాజుకు ఘన నివాళులు అర్పించారు.

# సీతమ్మ తల్లి జన్మదినోత్సవం భాగంగా శివాల పల్లి రామాలయంలో అభిషేక పూజలు



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:–** శ్రీరామచంద్రుడు సతీమణి సీతమ్మ తల్లి జన్మదినం కావడంతో చెన్నూరు మండలంలో రామాలయాల్లో శనివారం అభిషేక పూజలు నిర్వహించారు. చెన్నూరు మండలం శివాల పల్లె గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతమ్మ తల్లి జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి( ఉరుకుంద ఈరన్న స్వామి) ఆలయం వ్యవస్థాపకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా రామాలయంలో శ్రీరామ లక్ష్మణ సీత హనుమాన్లకు ఆలయ అర్చకులు అభిషేక పూజలు. అలంకరణ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చెన్నూరు మండల వ్యాప్తంగా ప్రతి రామాలయంలోనూ అభిషేకాలు పూజలు అలంకరణ నిర్వహించారు. చెన్నూరు ప్రధాన రామాలయంలో కూడా ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి.

# సిద్ధవటంలో ప్రపంచ మలేరియా దినోత్సవం

## • దోమల నివారణపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ



**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 25:–** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సిద్ధవటం మండలంలోని దిగువ పేట, ఆకుల వీధిలో పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రంగలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో కలిసి గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ, దోమల ద్వారా మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిల్వ నీరు లేకుండా జాగ్రత్త పడాలని, రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు లేదా కాయిల్స్ వాడాలని కోరారు. వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి మాట్లాడుతూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు ఎండలో బయట తిరగవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
26 -04-2026




## ప్రపంచ మలేరియా డే కార్యక్రమం

**తొండూరు మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యం లో ప్రపంచ మలేరియా డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు డాక్టర్ గవాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 2030 నాటికి భారతహ దేశం నుండి మలేరియా వ్యాధి లేకుండా చేయాలని ప్రభుత్వం అందించిన లక్ష్యం తో పనిచేయాలని మన మండలం మలేరియా లేకుండా,ప్రతి ఆశా కార్యకర్త తన గ్రామం లో మలేరియా వ్యాధి రాకుండా వ్యాధి త్వరిత గుర్తింపు, నివారణ,చికిత్స అందించాలని " మలేరియా నిర్మూలన దిశగా,ఇప్పుడు మనం సాధించగలం, తప్పక సాధించాలి అనే థీమ్ ద్వారా సిబ్బందికి అవగాహన కలిగించి మలేరియా అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామము లో విరివిగా చేపట్టాలని తెలిపారు. తర్వాత సిబ్బంది తో చిన్న దోమబి పెద్ద ప్రమాదం. దోమ పుట్టరాదు బి దోమ కుట్టరాదు. పరిసరాల పరిశుభ్రత బి మనందరి బాధ్యత. లాంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నహీదా,కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ ఆరోగ్య ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా మోహన్ రెడ్డి నియామకం

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి ఘన సత్కారం




**సిద్దవటం మన జనప్రగతి ఏప్రిల్ 25:–**మండలానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన నివాసంలో మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, దానికి మోహన్ రెడ్డి ఎదుగుదలే నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవి వరకు ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, కాడే శ్రీనివాసులు నాయుడు, దారపునేని దశరథ రామానాయుడు, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రామిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేడు 2K రన్

### - మున్సిపల్ కమిషనర్ ముని కుమార్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:–**భారత జనగణన - 2027 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేపు నేడు పులివెందుల పట్టణంలో 2K రన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి ముని కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.నేటి ఉదయం 7:00 గంటల నుండి 9:00 గంటల వరకు,గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై పూల అంగళ్ల మీదుగా పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్ఆర్ సర్కిల్ వరకు ఈ రన్ కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,జనగణన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పులివెందుల పురపాలక సంఘం కమిషనర్ కోరారు.ఈ అవగాహన కార్యక్రమానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

## శ్రీమద్ భగవద్గీత ప్రథమ వార్షికోత్సవం

### ● మాధవరంలో ఆధ్యాత్మిక శోభ






**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మండలంలోని మాధవరం-1లో వెలసిన శ్రీశ్రీశ్రీ భద్రావతీ సమేత భావనారాయణ స్వామి మరియు శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి వారి సంయుక్త దేవాలయాల ప్రాంగణంలో "శ్రీమద్ భగవద్గీత అవగాహన కార్యక్రమ" ప్రథమ వార్షికోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, పారాయణాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక వక్తలు భగవద్గీత విశిష్టతను వివరించారు. సంసార సాగరాన్ని సులభంగా దాటడానికి గీతా పఠనం ఒక్కటే మార్గమని, శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన ఈ జ్ఞాన కణికలు మానవజాతికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. ఆచార్య వినోబా భావే, స్వామి వివేకానంద వంటి మహనీయుల సందేశాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉదయం 8నుండి మధ్యాహ్నం 12వరకు శ్రీమద్ భగవద్గీత అమృతవచనాల బోధన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసినారు. సాయంత్రం 5నుండి రాత్రి 7:30 వరకు శ్రీమద్ భాగవతం, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. శ్రీ మహావిష్ణు సహస్రనామ పారాయణం అనంతరం గోవింద నామస్మరణ, 'హరే రామ' సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, పిల్లలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని గీతా పారాయణ మెదటి వార్షికోత్సవ వేడుకలను తిలకించారు.

## మే 9న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

### ● న్యాయవాదులు,పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జడ్జి



**పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:–**వచ్చే నెల మే 09 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేసి జయప్రదం చేయాలని పత్తికొండ జూనియర్స్ విల్ జడ్జి కోర్స్ జడ్జి జోష్ణ దేవి అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ కోర్టులో న్యాయవాదులు, పోలీసులతో జడ్జి వేరువేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను, బ్యాంక్ డిఫాల్టర్ కేసులు పరిష్కరించేందుకు వీలుంటుంది అన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. అందుకు న్యాయవాదులు తమక్షిదారులను ఒప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మేవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, ఇతర న్యాయవాదులతోపాటు, సిఐ పులి శేఖర్ జయన్న ఇతర పోలీస్టేషన్ల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## దస్తగిరి హత్య వెనుక వైకాపా మాజీ ప్రతినిధుల హస్తం

### భూకబ్జాలు,రూ.200 కోట్ల నకిలీ డాక్యుమెంట్ల వివాదమే హత్యకు కారణం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:**వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక ఆ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధుల కుట్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం పులివెందులలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హత్యకు సంబంధించి పలు సంచలన విషయాలను బయటపెట్టారు.దస్తగిరి హత్యకు గంజాయి ముఠాలకు ఎటువంటి సంబంధం లేదని, వందల కోట్ల విలువైన భూ లావాదేవీల్లో వచ్చిన విభేదాలే అసలు కారణమని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.కడప కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 492లో ఉన్న కాలువ పురంబోకు భూములతో పాటు,దళితులకు చెందిన డీకేటి పట్టా భూములను వైకాపా నేతలు దస్తగిరితో కలిసి ఆక్రమించారని ఆయన పేర్కొన్నారు.ఆ భూముల్లో లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మే క్రమంలోనే ఈ విభేదాలు తలెత్తాయని వివరించారు.దళిత రైతు పుల్లయ్యకు చెందిన భూమిని దస్తగిరి తండ్రి పేరు కూడా పుల్లయ్య కావడంతో అవకాశాన్ని ఉపయోగించి రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి అక్రమంగా దక్కించుకున్నారని ఆరోపించారు.దస్తగిరి నివాసంతో పాటు వైకాపాకు చెందిన ఒక మాజీ ప్రతినిధి ఇంట్లో పోలీసులు జరిపిన సోదాల్లో వందల కోట్ల విలువైన నకిలీ డాక్యుమెంట్లు, ప్రభుత్వ అధికారుల పేర్లతో ఉన్న నకిలీ స్టాంపులు దొరికినట్లు రాంగోపాల్ రెడ్డి వెల్లడించారు.ఈ పత్రాల ప్రకారం కమలాపురం మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యుల పేరుతో సుమారు రూ.200 కోట్ల విలువైన భూ లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు.పార్టీలో కీలక నేతగా ఉన్న దస్తగిరి హత్యపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకుస్పందించకపోవడం,కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడంపై ఎమ్మెల్సీ విమర్శలు గుప్పించారు.చిన్న చిన్న విషయాలకే హడావుడి చేసే జగన్ తన సొంత జిల్లాలో ముఖ్య కార్యకర్త హత్యకు గురైతే ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ఆయన ప్రశ్నించారు.సాక్షి పత్రిక ద్వారా ఈ హత్యను గంజాయి గొడవగా చిత్రీకరించి తప్పుడు కథనాలు వడ్డించారని మండిపడ్డారు.ఈ కేసులో సూత్రధారులు,పాత్రధారులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.గత ఐదేళ్ల కాలంలో జిల్లాలో జరిగిన భూముల ఎన్ఓసి మంజూరుపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.ఈ విషయమై వచ్చే వారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి విన్నవించనున్నట్లు రాంగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## మాదకద్రవ్య రహిత సమాజం లక్ష్యం: కలెక్టర్ నిశాంత్ కుమార్

### ● "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారంతో అవగాహన పెంపు:ఎస్పీ ధీరజ్ కునుబిల్లి




**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 25:–** జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టి మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల కమిటీ సమావేశంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాల నియంత్రణకు శాఖల మధ్య సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల సమావేశాల్లో మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని తప్పనిసరిగా చర్చించాలన్నారు. గుట్కా విక్రయాలపై కూడా నిఘా పెంచి, మైనర్లకు తంబాకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు 3 గంజాయి కేసులు నమోదు చేసి 192 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ వజ్ర ప్రహార్"లో భాగంగా సింథటిక్ డ్రగ్స్ నియంత్రణ, నెట్‌వర్క్‌ల నిర్మూలనపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన ఆనందం ఆవిరి... గుండెపోటుతో స్కూల్ అసిస్టెంట్ మృతి





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:**ఆయన ఆశయం ఫలించింది నాలుగు పదుల వయసులో పోరాడి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు.ఇన్నాళ్ల కష్టం తీరిందని ఆ కుటుంబం సంతోషించేలోపే విధి వంచించింది.నిన్నటి వరకు తోటి వారితో కలిసి ఆనందంగా ఉన్న ఆ ఉపాధ్యాయుడు అనంతలోకాలకు వెళ్లిపోయారు. పులివెందుల మండలం అచ్చవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొవ్వూరు బాలయ్య (40) శనివారం కడపలో గుండెపోటుతో అకాల మరణంచెందారు.అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను కడపలోని హోలిస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.బాలయ్య ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో సుదీర్ఘకాలం శ్రమించారు. 2025 మెగా డిఎస్సీ లో స్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం) గా ఎంపికయ్యారు. ప్రస్తుతం కడపలోని అంగడివీధిలో నివాసముంటున్న ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.చేతికి అందిన ఉద్యోగం,స్థిరపడుతున్న కుటుంబం ఇంతలోనే ఆయన మరణించడంతో ఆ కుటుంబం దిగ్భ్రాంతిలో మునిగిపోయింది.బాలయ్య గారి మృతి పట్ల అచ్చవెల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, పులివెందుల మండల విద్యాశాఖాధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి విద్యాశాఖకు తీరని లోటు అని కొనియాడారు.బాలయ్య అకాల మరణం పట్ల ఎస్టీయూ (స్టేట్ టీచర్స్ యూనియన్) కడప జిల్లా శాఖ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సుదీర్ఘకాలం పోరాడి ఉద్యోగం సాధించిన వ్యక్తి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధిత కుటుంబానికి ఎస్టీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా శాఖ ప్రతినిధులు వినమ్ర నివాళులర్పించారు.

## పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో టమోటా ప్రాసెసింగ్‌పై పరిశ్రమ సందర్శన



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:** స్థానిక ఆహార సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో ఐ.సి.ఏఆర్ షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్టులో భాగంగా శనివారం టమోటా ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం నిర్వహించబడింది.ఇందులో భాగంగా నాల్గవ గ్రూపు సభ్యులను ప్రొద్దుటూరులోని రమాదేవి ఫుడ్స్ పరిశ్రమకు సందర్శన నిమిత్తం తీసుకెళ్లారు.ఈ పర్యటనలో పులివెందుల మరియు లింగాల మండలాలకు చెందిన ఎస్సీ కులాల మహిళలు,యువత మరియు రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రమాదేవి ఫుడ్స్ సీ.ఈఓ శిరీష స్వయంగా పాల్గొని టమోటా ఊరగాయ తయారీలోని వివిధ దశలపై శిక్షణ ఇచ్చారు.టమోటాలను ముక్కలుగా కోయడం మరియు సోలార్ టన్నెల్ డ్రయర్‌లో శాస్త్రీయంగా ఎండబెట్టే విధానం గురించి తెలియజేశారు.ఊరగాయకు కావలసిన పదార్థాల మిశ్రమం మరియు టమోటా క్యూరింగ్ పద్ధతుల గురించి ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేసే పద్ధతులు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మరియు ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా లాభాలు పొందే మెళకువలను వివరించారు.ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ, టమోటా,మామిడి,నిమ్మ వంటి పండ్లతో పచ్చళ్లు తయారు చేయడం ద్వారా మహిళలు మరియు యువత స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు.నాణ్యమైన ప్రాసెసింగ్ మరియు సరైన మార్కెటింగ్ అనుసరిస్తే నిరుద్యోగులు మంచి లాభాలు ఆర్జించవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్శన ద్వారా టమోటా ఊరగాయ తయారీ మరియు ఇతర ఆహార పదార్థాల ప్రాసెసింగ్ గురించి పూర్తి అవగాహన కలిగిందని శిక్షణ పొందిన అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మాతో పాటు,అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, కళాశాల విద్యార్థులు గిరీష్, సిసింద్ర,వీరబ్రహ్మం మరియు లింగాల మండల పరిసర ప్రాంతాల ఔత్సాహిక అభ్యర్థులు పాల్గొన్నారు.

# రెండవ రోజుతో ముగిసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ




**గాలివీడు మన జనప్రగతి న్యూస్ ఏప్రిల్ 25:** –అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో నిర్వహించిన రెండు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా రైతులు మరియు రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కే) సిబ్బంది బయో రిసోర్స్ సెంటర్ (బి ఆర్ సి)ను సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గౌతమీ మేడం రైతులకు మార్గనిర్దేశం చేస్తూ, అక్కడ అందుబాటులో ఉన్న ఘనజీవామృతం, ద్రవజీవామృతం మరియు వివిధ కషాయాల తయారీ విధానాలు, వాటి వినియోగంపై వివరించారు. ఈ జీవ ఆధారిత పదార్థాలు మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి, పంటలకు అవసరమైన పోషకాలను అందించడం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం వంటి ప్రయోజనాలు కలిగిస్తాయని తెలిపారు. రైతులు ఈ బయో ఇన్‌పుట్స్‌ను తమ పొలాల్లో తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే వరి పంటలో పి ఎం డి ఎస్ (ముందస్తు వర్షాకాల ఎండ విత్తన పద్ధతి)పై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి విత్తనాలను వెదజల్లే విధానాన్ని ప్రదర్శించారు. ఈ విధానం ద్వారా మట్టిలో తేమను సమర్థవంతంగా వినియోగించుకోవడం, సమాన మొలకలు సాధించడం, తక్కువ వర్షపాతం ఉన్నా పంటను విజయవంతంగా సాగు చేయడం సాధ్యమవుతుందని వివరించారు. అదనంగా క్లాస్‌రూమ్ శిక్షణలో ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు, మట్టిలో జీవవైవిధ్యం పెంపకం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి ఫార్మింగ్ ప్లాన్ తయారీపై చర్చించి గ్రామ స్థాయిలో సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు మరియు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పి ఎం డి ఎస్ విధానం మరియు బయో ఇన్‌పుట్స్ వినియోగంపై సమగ్ర అవగాహన పొందారు.

# అధికారం శాశ్వతం కాదు నోరు అదుపులో పెట్టుకో...

## అక్కులగారి విజయ్ వ్యాఖ్యలపై వైసీపీ నేతల తీవ్ర ఆగ్రహం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:** వైసీపీ నాయకులపై అక్కులగారి విజయ్ చేసిన విమర్శలకు పులివెందుల నియోజకవర్గ వైసీపీ నేతలు ధీటుగా బదులిచ్చారు. శనివారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సంస్కారం లేని మాటలు మాట్లాడితే సహించేది లేదని నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. కుటుంబ సమస్యల్లో వేలు పెడుతూ, వైఎస్ షర్మిల గురించి పదే పదే మాట్లాడుతున్న బీటెక్ రవిని అడ్డుకునే ధైర్యం మీకు ఉందా? అని వైసీపీ నేతలు ప్రశ్నించారు. మాట తప్పని, మడమ తిప్పని పరిపాలన శ్రీరామచంద్రుడి లక్షణాలని కానీ అధికారం కోసం అబద్ధాలు చెబుతూ జూదం, బెట్టింగ్, ఇసుక మాఫియాలను ప్రోత్సహించే వారిని రాముడితో పోల్చడం హాస్యాస్పదమని మండిపడ్డారు. సొంత కుటుంబ సభ్యులైన జూనియర్ ఎన్టీఆర్‌ను మీ పార్టీ నేతలు దూషించినప్పుడు మీ పౌరుషం ఏమైందని అక్కులగారి విజయ్‌ను నిలదీశారు. వైఎస్ కుటుంబం కాలిగోటి మట్టికి కూడా సరితూగని వారు ప్రెస్ మీట్లలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం వారి సంస్కార హీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కర్మ సిద్ధాంతం ప్రకారం ప్రతి ఒక్కరూ సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని వైసీపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రమేష్, సుదర్శన్, ఈశ్వరయ్య, కార్తీక్, విజయ్, ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ సోషల్ మీడియా ప్రతినిధులకు "బహుజన బంధు" పురస్కారాలు ప్రదానం

## ● డాక్టర్ వివేకానంద రెడ్డి యాదవ్ రెడ్డికు ఘన సన్మానం






**అనంతపురం, మన జనప్రగతి ఏప్రిల్ 25:–** సమాజంలో సోషల్ మీడియా పాత్రను గుర్తిస్తూ, రాయలసీమ జిల్లాల సోషల్ మీడియా ప్రతినిధులకు "బహుజన బంధు" పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎన్‌కేఆర్ యాదవ్ భవన్‌లో నిర్వహించబడింది. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్‌పీఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్‌ఈఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో ఈ పురస్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రధాన మీడియా రాజకీయ పార్టీలకు మరియు కొన్ని వర్గాల ప్రయోజనాలకు పరిమితమై, సామాజిక బాధ్యతను విస్మరిస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రతినిధులపై సమాజ బాధ్యత మరింత పెరిగిందని, అవినీతి, అక్రమాలపై పోరాడుతూ ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి సేవ చేస్తున్న సోషల్ మీడియా ప్రతినిధులను గుర్తించి, వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పురస్కారాలు అందజేశారు. **పురస్కార గ్రహీతలు** డాక్టర్ యాదటి వివేకానంద యాదవ్ (ఎమ్‌జేపీ న్యూస్ ఛానల్, మన జనప్రగతి తెలుగు దినపత్రిక, న్యూ అలెర్ట్ ఆంగ్ల దినపత్రిక కడప జిల్లా), డి. కృష్ణయ్య (రామ రాజ్యం టీవీ న్యూస్ ఛానల్, పులివెందుల) యాగంటి (వైజిఎన్ న్యూస్, డోన్), మధుశేఖర్ (క్యూ మీడియా తెలుగు, డోన్), నులక చందనం శ్రీనివాసులు (సిబిఐ69 ఛానల్, నంద్యాల), శ్రవణ్ (బంజారా టీవీ, అనంతపురం), రాజు (తెలుగు సవ్వడి, అనంతపురం), హనుమంత రెడ్డి, శ్రీనివాసులు, వంశి, సాయి రెడ్డి, సతీష్, రవిచంద్ర (అనంతపురం), నాగరాజు (నంద్యాల) తదితరులు పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఈఎఫ్ జాతీయ అధ్యక్షుడు జి. నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్. నారాయణ నాయక్, ఆర్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విటల్ గౌడ్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు పెరుగు శ్రీకృష్ణ యాదవ్, ఆర్‌ఈఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు టి. రాజా రమేష్, కడప జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, బీసీ ఉద్యోగుల సంక్షేమ నాయకులు ఆంజనేయులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. చింతా చంద్రమోహన్, విశ్వవిద్యాలయాల రాష్ట్ర అధ్యక్షుడు సి. చింతన్న, బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మన్న, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో రోడ్డు ప్రమాదం


## ● మైనర్ల అతివేగం, ముగ్గురికి తీవ్ర గాయాలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 25:** పులివెందుల పట్టణంలో శనివారం మధ్యాహ్నం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మైనర్ బాలుర అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. భాకరాపురం వీధికి చెందిన మైనర్ బాలురు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వస్తూ, ఎదురుగా వస్తున్న వాటర్ క్యాన్ల ఆటోను బలంగా ఢీకొన్నారు. మైనర్ల మితిమీరిన వేగం మరియు అజాగ్రత్త వల్ల బైక్‌పై ఉన్న వారికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. వాహనాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వారు పట్టణంలోని భాకరాపురం వాసులుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# టీ – సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం




**హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్న టీ–సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీ సేవ సెంటర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాన్ కార్డు, ఆధార్ కార్డు, కరెక్షన్, విమాన, బస్సు, ట్రైన్ టికెట్ల బుకింగ్స్, బ్యాంక్ మనీ ట్రాన్స్ ఫర్ వంటి 100కు పైగా ప్రభుత్వ పరీక్షలకు వెయ్యికి పైగా ఉపాధి అవకాశాలున్న స్కిల్ డెవలప్ మెంట్ కోర్సుల్లో అన్ లైన్ శిక్షణ సేవలను అందించడం ద్వారా ఉపాధి పొందవచ్చు నని ఆయన పేర్కొన్నారు. అసక్తిగల అభ్యర్థులు మే 5లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. క్రొత్త పాన్ కార్డులు అప్లై, కరెక్షన్ చేయవచ్చు, బస్సు, ట్రైన్, విమాన టికెట్స్ బుకింగ్స్, బ్యాంకు మనీ ట్రాన్స్ ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఏటీఎం సేవలు, కాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్, కార్ ఇన్సూరెన్స్, బిల్లుల చెల్లింపులు, 1000 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణా తరగతుల కు నమోదు కేంద్రం , 500 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ కొరకు నమోదు కేంద్రం, 100 కి పైగా ప్రభుత్వ పరీక్షలకు మాక్ టెస్ట్ లకు నమోదు కేంద్రం, టీ – సేవ ప్రతి సంవత్సరం టీ – సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ద్వారా 15 లక్షలకు పైగా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు 1000కి పైగా ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించనుంది. ఆన్ లైన్ సేవలు వినియోగదారులకు అందించడంతో పాటు ఆన్ లైన్ లో వివిధ సేవలను అందించడం ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి పొందే వీలుంది. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్: www.tsevaonline.com ఫోన్: 8179955744 సంప్రదించాలని కోరారు.

# మహాభారత యజ్ఞంలో కురుపాండవుల జననం హరికథగా వివరణ



**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 25:–** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలో జరుగుతున్న మహాభారత యజ్ఞ కార్యక్రమంలో శనివారం హరికథ నిర్వహించారు. ఈ సందర్భంగా భాగవతారిణి శారద గారు కౌరవులు, పాండవుల జననం అంశాన్ని హరికథ రూపంలో భక్తులకు వివరించారు. మహాభారతం వినడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని ఆమె తెలిపారు. యజ్ఞం నాలుగవ రోజు కొనసాగుతుండగా, ఇంకా 11 రోజుల పాటు కార్యక్రమాలు జరుగనున్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కీర్తిశేషులు అయోధ్యపురం బాలకృష్ణారెడ్డి గారి స్మారకార్థంగా వారి సతీమణి రాములమ్మ ఆధ్వర్యంలో, కుమార్తె మద్దిరేవుల పద్మావతమ్మ, కుమారులు రమేష్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆగ్రో వెంకట్ రెడ్డి, రామాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి, సహదేవ రెడ్డి, భవనం వెంకట్రామిరెడ్డి, అయోధ్యపురం ప్రసాద్ రెడ్డి, దామోదర్ నాయుడు, భక్తవత్సల రెడ్డి, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మహాభారతం భారతీయ సంస్కృతికి మూలస్తంభం: సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య జిల్లా మన జనప్రగతి ఏప్రిల్ 25:–** మహాభారతం భారతీయ సంస్కృతికి మూలస్తంభమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. అరవీడు పాతపాళెం సమీపంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మహాభారత యజ్ఞంలో భాగంగా కిచకవధ కార్యక్రమానికి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఆయన శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహాలకు పూజలు చేసి టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ మహాభారతం ధర్మం, న్యాయం, నీతి, కుటుంబ విలువలను తెలియజేసే గొప్ప ఇతిహాసమని అన్నారు. పాండవుల ధర్మపరమైన పోరాటం, కురుక్షేత్ర యుద్ధం ఇచ్చిన సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. యువతకు స్ఫూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలే ముందుండి ఇలాంటి మహత్తర కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మహాభారత ప్రదర్శనలో పాత్రల వేషధారణలు, యుద్ధ ఘట్టాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలను అభినందిస్తూ, ప్రతి సంవత్సరం మరింత వైభవంగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెన్నహోబిలంలో 27న రథం ట్రయల్ రన్

## - మే 6న మహాబ్రహ్మ రథోత్సవం నిర్వహణ

**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 25:–** జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన మహాబ్రహ్మ రథోత్సవాన్ని మే 6న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. రథోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ రథానికి సమగ్ర మరమ్మత్తులు చేపట్టింది. చక్రాలు, పీఠం, పైభాగంలో అవసరమైన ఆధునీకరణ పనులు పూర్తి చేసి రథాన్ని సిద్ధం చేశారు. రథం భద్రత, సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ఈ నెల 27న ఉదయం 10 గంటలకు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ (తహసిల్దార్) అధికారులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొని రథం కదలికలను పరిశీలించనున్నారు. ట్రయల్ రన్ విజయవంతమైతే రథోత్సవం రోజున స్వామివారి ఊరేగింపు నిరాఘాటంగా సాగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిణామంపై భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ అధికార ప్రతినిధిగా కేవీ రమణ



**అనంతపురం మన జనప్రగతి ఏప్రిల్ 25:–** వైఎస్సార్‌సీపీ జోనల్ అధికార ప్రతినిధిగా కేవీ రమణను పార్టీ అధిష్టానం నియమించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినం దుకు ఆయన పార్టీ అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయ కర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలియజే శారు. రాయలసీమ బెస్త సామాజిక వర్గానికి తొలిసారిగా ఇలాంటి బాధ్యత రావడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జోనల్ పరిధిలో కార్య కర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# గ్రామ స్వరాజ్యానికి పంచాయతీరాజ్ బలం

## కూటమి పాలనలో గ్రామాలకు అధికారం
## స్థానిక సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి
## జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్.




**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 25:–** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామ స్వరాజ్యం దిశగా ముందడుగు వేస్తోందని పులివెందుల జనసేన నాయకుడు డా. దాసరి రవిశంకర్ తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి విప్లవాత్మక మార్పులతో ప్రతి గ్రామ పంచాయతీకి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహకారంతో స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామసభలు, పల్లె పండుగలు, స్వచ్ఛ రథాల వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

# జలధార కార్యక్రమాన్ని చక్కటి ప్రణాళికతో అమాలు చేయాలి

**మండల స్థాయి బృందాలు సమన్వయం తో ఉత్సాహం గా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప మన జనప్రగతి ఏప్రిల్ 25 :-** నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల భాగస్వాములతో జలధార కార్యక్రమాల ప్రణాళికలను మరింత ప్రాధాన్యతతో పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి నోడల్ అధికారులు,మండల స్థాయి బృందాల అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. 'జలధార.. జల హారతి, నీటి భద్రత- అమలు ప్రణాళిక పై.. అన్ని మండలాల నోడల్ అధికారులు,ఎంపిడిఓ లు,ఇరిగేషన్,డ్వామా అధికారులు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం,నీటి వనరులు సంరక్షణ,సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించాలన్నారు.అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు,వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం,వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మే 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు గ్రామాల వారీ గా వారి పరిధి లోని చెరువుల్లో వారి సొంత అవసరాలకు మట్టిని తోలుకోవచ్చని,



కమర్షియల్ గా కాకుండా వారి సొంత అవసరాలకు మట్టిని తోలు కోవచ్చునని తెలియజేసారు. ఈ విషయంలో గ్రామస్థులు వాణిజ్య అవసరాలకు కాకుండా కేవలం వారి సొంత అవసరాలు అంటే.. పొలాలకు మట్టి తోలడం, ఇంటి నిర్మాణం కోసం, గ్రామంలో అభివృద్ధి అవసరాలకు, ఇంటి పరిసరాల పనుల కోసం చెరువుల నుండి ఉచితంగా మట్టిని తోలుకోవచ్చన్నారు. కాగా ఈ ప్రక్రియలో గ్రామస్థులు సొంత అవసరాల కోసం, వారి సొంత ఖర్చుతోనే ఇరిగేషన్ అధికారులు సూచించిన డీసిల్టేషన్ నిబంధనల మేరకు.. మట్టి లెవెల్స్ ప్రకారం తవ్వుకోవచ్చన్నారు.సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం,కాలువల పూడిక తీత,లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లో చెక్ డ్యాములు,రోడ్డు పక్కన ఉన్న కాల్వల డైవర్షన్ వంటి పనులు చేసి ఉంటే గుర్తించి.. క్లియర్ చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పనులనుప్రతిపాదించాలన్నారు.పనుల గుర్తింపు,పనుల నిర్వహణ కు సంబంధించి జేసీబీలు,ఇతర సాంకేతిక పరికరాల అవసరాల నివేదికలను ఇవ్వాలన్నారు.గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు,కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు,కాలువల అను సంధానం,భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం స్లూయిజ్ కాల్వల రిపేరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కాస్కెట్ ట్యాంక్ లు,తాత్కాలికంగా మళ్లింపు చేసిన కాలువలను గుర్తించి రిస్టోర్ చేయాలన్నారు.ఈ పనుల్లో ప్రజలు ముఖంగా మహిళా రైతులు,డ్వాక్రా మహిళలు భాగస్వామ్యంతో పనులను వేగవంతంగా, నాణ్యతగా చేపట్టాలన్నారు. జలవనరులు శాఖ,అటవీ శాఖ,పంచాయతీ రాజ్, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖలు,డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశ గా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశం లో డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్, గ్రౌండ్ వాటర్.డిడి మురళీధర్, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**ఒంటిమిట్ట మన జనప్రగతి ఏప్రిల్ 25:-** ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.వెంకటేశ్వర్లను శనివారం ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు చెందిన సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మికుల డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో నాయకులు సిఐను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. గతంలో రాజంపేట, కోడూరు, చిట్వేలి ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉందని, అదే స్ఫూర్తితో ఒంటిమిట్టలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు సిఐను గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, ఉన్నం కిరణ్ స్వామి, మౌలాలి, చలపాటి చంద్ర, రామ్మోహన్ నాయుడు, సుధా మురళి, ఆడిటర్ పుత్త శివానంద రాయల్, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం

**కడప మన జనప్రగతి ఏప్రిల్ 25:-** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి యామిని, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల లో ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు గౌరవ నల్సా పథకములు అయిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ల పై న్యాయ సేవల సభ్యులకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ ను న్యాయ సేవా సదన్ కడప నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్ గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్




పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుకు వాటిని వివరించారు.జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024.. వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం 2022, జాతీయ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం పథకం కింద చర్యలు మరియు జోక్యాలు మానసిక ఆరోగ్యం సంరక్షణ పొందే హక్కులు హక్కు వ్యక్తిగత పరిచయాలు మరియు కమ్యూనికేషన్, ముందస్తు మరియు భద్రత హక్కు, ఇంట్లో మరియు కుటుంబంతో నివసించే హక్కు, న్యాయం పొందే హక్కు, మానసిక ఆరోగ్యం వద్ద న్యాయ సేవలు స్థాపనలు మనోన్యాయ క్లినిక్లు చట్టపరమైన సేవల ప్రదాతలు మరియు సంస్థ యొక్క బాధ్యతలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో యస్. ప్రసాద్, ఛైర్మన్, పర్మనెంట్ లోక్ అదాలత్, యం. రేశ్మ, కడప ఒక్కటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, ముకేష్ కుమార్, బద్వేల్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, గౌరవ మిస్. తేజస్విని రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, కడప మరియు అన్నమయ్య జిల్లా స్థాయి అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, న్యాయ సేవల సభ్యులైన ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

## వై.వి.యూ నాన్-టీచింగ్ ఉద్యోగి విష్ణువర్ధన్ రెడ్డి మృతి



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 25:-**యోగి వేమన విశ్వవిద్యాలయం (వై వి యూ) దూరవిద్య విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి (32) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన స్వగ్రామం వీరపు నాయనపల్లి.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం పట్ల సహచర ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, సహోద్యోగులతో కలిసిమెలిసి ఉండే విష్ణువర్ధన్ ఇక లేరనే వార్త విని వారు కన్నీరుమున్నీరవుతున్నారు.ఈ ఘటనపై విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కులసచివులు ఆచార్య పద్మ, ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాసులు సంతాపం వ్యక్తం చేశారు. టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, ఏపీకాస్ ఉద్యోగ నాయకులు కూడా ఆయన మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

# రైతు సంక్షోభానికి వైసీపీ కారణం

**• అభివృద్ధికి కూటమి మార్గం • అబద్ధాల ప్రచారంతో రైతులను మోసం చేసిన వైసీపీ**

**• కూటమి పాలనలో రికార్డు స్థాయికి దూసుకెళ్తున్న వ్యవసాయం**

**అమరావతి మన జనప్రగతి ఏప్రిల్ 25:-** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాల పునాది మీద నిలిచినవని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలిచి గిట్టుబాటు ధరలు, సమయానికి విత్తనాలు, ఎరువులు, నీటి పారుదల సదుపాయాలు అందిస్తూ వ్యవసాయాన్ని బలోపేతం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం వాస్తవాలను వక్రీకరించి అబద్ధాల ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. వైసీపీ పాలనలో రైతులు అప్పుల భారంతో నలిగిపోవడం, పంటలకు సరైన ధరలు దక్కక రోడ్డెక్కిన ఘటనలు ప్రజలు మర్చిపోలేదని, ఆ కాలంలో వ్యవసాయం క్షీణించి రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక యంయస్పి అమలులో కట్టుబడి ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటూ 202526లో రూ.300 కోట్ల కేటాయిస్తే సుమారు రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అందులో పొగాకు (రూ.240 కోట్లు), మామిడి (రూ.190 కోట్లు), ఉల్లి కొనుగోలు (రూ.17.20 కోట్లు), ఉల్లి నష్టపరిహారం (రూ.128.33 కోట్లు), కోకో (రూ.12 కోట్లు) వంటి పంటలకు ప్రత్యక్ష మద్దతు అందించామని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో కేటాయింపులు ఉన్నా ఖర్చు చేయకుండా తప్పుడు లెక్కలు చూపించి రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. 25 వేలు ఉన్న ఉల్లి నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేల వరకు పెంచి రైతులకు ఉపశమనం కల్పించామని, ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చలు జరుపుతూ రైతులకు అనుకూల నిర్ణయం తీసుకురాబో తున్నామని వెల్లడించారు. 20192024 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి 143175 లక్షల మెట్రిక్ టన్నుల మధ్యే నిలిచిపోయి 2023-24లో 143 లక్షల టన్నులకు పడిపోవడం వైసీపీ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తుండగా, 2024 తర్వాత కూటమి పాలనలో 163 లక్షల టన్నుల నుంచి 2025-26లో 237 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగి సుమారు 51% వృద్ధి నమోదు కావడం వ్యవసాయ రంగంలో సంభవించిన మార్పుకు నిదర్శనమని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యాన రంగంలో కూడా చరిత్రాత్మక పురోగతి సాధిస్తున్నామని పేర్కొంటూ, మైక్రో ఇరిగేషన్‌లో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 2014-19లో 6.58 లక్షల హెక్టార్లతో పోలిస్తే, వైసీపీ కాలంలో అమలు తగ్గిపోగా, కూటమి ప్రభుత్వం వచ్చాక వేగవంతం చేసి 2024-26 మధ్య లక్షల హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాలు కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వం వదిలిన బకాయిల్లో రూ.881 కోట్లు చెల్లించడంతో పాటు, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచుతూ, జీవీఏ ను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతు న్నామని, ఆయిల్ పామ్ సాగులో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని, కొత్త విస్తరణకు భారీ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, ఆదాయం పెంపు, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని, వాస్తవాలు తెలుసుకోకుండా అబద్ధాలు ప్రచారం చేసే వైసీపీ నేతల మాటలను ప్రజలు తిప్పికొడతారని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా హెచ్చరించారు.






PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174